రాజును పరామర్శిస్తున్న పెద్ది

బాధితుడికి పెద్ది పరామర్శ

నర్సంపేట రూరల్, నవంబర్ 24: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి బగ్గి రాజును మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. హనుమకొండలోని ప్రైవేట్ దవాఖానలో బాధితుడికి పెద్ది ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

సెంట్రింగ్ కార్మికుడి మృతి

ఖిలావరంగల్, నవంబర్ 24: బిల్డింగ్ పైనుంచి కిందపడి చికిత్స పొందుతూ సెంట్రింగ్ కార్మికుడు మృతి చెందాడు. మిల్స్‌కాలనీ సీఐ జే వెంకటరత్నం కథనం ప్రకారం.. పాపయ్యపేట చమన్‌కు చెందిన ఎర్ర వినయ్‌కుమార్ ఈ నెల 19న శివనగర్‌లో ఓ భవనానికి సెంట్రింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి గాయపడ్డాడు. అంబులెన్స్‌లో అతడిని ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడి భార్య ఎర్ర జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రేషన్ డీలర్ల నూతన కమిటీ

కరీమాబాద్, నవంబర్ 24: ఖిలావరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కమిటీ అధ్యక్షురాలిగా మంద భారతి, ప్రధాన కార్యదర్శిగా మంద శ్రీవాణిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించినందుకు సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఖిలావరంగల్ మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సాయం

రాయపర్తి, నవంబర్ 24: మండలంలోని జింకురాంతండా పరిధి ఈదులకుంట తండాకు చెందిన భూక్యా అనిత-భాస్కర్ కుమార్తె మీనాక్షి అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతోంది. నిరుపేద కుటుంబానికి చెందిన మీనాక్షి మెరుగైన వైద్యం కోసం మైలారం గ్రామానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తన సంస్థ ప్రతినిధి భూక్యా సురేందర్ రాథోడ్ నాయక్‌తో ఆదివారం రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న సురేందర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

CHANGE OF NAME
★I, MOHAMMED IMTIAZ ALI (Old Name) H.No: 3-4-582, Sudhanagar Street, Hanamkonda. Dist Pin-506001. TG, Here by declare that. I have changed my name MOHD IMTIAZ ALI (New Name) for all purpose.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

కార్పొరేటర్ పుర్ఖాన్‌ను సన్మానిస్తున్న నాయకులు

భక్తిశ్రద్ధలతో గ్యార్మీ షరీఫ్

పోచమ్మమైదాన్/ఖిలావరంగల్/గీసుగొండ, నవంబర్ 24: వరంగల్ 21వ డివిజన్‌లోని మోమిన్‌పురంలో ఆదివారం గ్యార్మీ షరీఫ్ నిర్వహించారు. స్థానిక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానికులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్‌ను సత్కరించారు. వరంగల్ 17వ డివిజన్‌లోని ఆదర్శనగర్‌లో గ్యార్మీ షరీఫ్ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరంగల్ 16 డివిజన్ జాన్‌పాకలో గ్యార్మీ షరీఫ్ వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట జానీ, సంతోష్, సాల్మాన్, దస్తగిరి, సలీం, మసూద్ ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఆఫీసర్ రియాజుద్దీన్

ఎన్‌సీసీలో చేరితే సామాజిక బాధ్యత పెరుగుతుంది

ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ ఎండీ రియాజుద్దీన్

నర్సంపేటరూరల్, నవంబర్ 24: ఎన్‌సీసీలో చేరడం వల్ల వ్యక్తిగత క్రమశిక్షణతోపాటు సామాజిక బాధ్యత, దేశభక్తి పెంపొందుతుందని వరంగల్ ఎన్‌సీసీ థర్డ్ ఆఫీసర్ ఎండీ రియాజుద్దీన్ అన్నారు. లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్‌లో ఎన్‌సీసీ డే వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత విద్యార్థులకు ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. రక్షణ శాఖలో ఉద్యోగాలు సాధించడానికి ఎన్‌సీసీ దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, ప్రదీప్, వినోద్, శ్రీకాంత్, భవానీచంద్, రాజేశ్ పాల్గొన్నారు.

డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో రాంరెడ్డి

డేటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలి

నర్సంపేటరూరల్, నవంబర్ 24: సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలని జడ్పీ సీఈవో రాంరెడ్డి సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఆయన అధికారులు, ఎన్యుమరేటర్లకు సూచనలు చేశారు. ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. 100 శాతం డేటా ఎంట్రీని సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 30 వరకు పూర్తి కావాలన్నారు. కార్యక్రమంలో సీపీవో గోవిందరాజన్, ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

8న జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 24: వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలు డిసెంబర్ 8న ఉదయం 11 గంటలకు హంటర్‌రోడ్‌లోని హనుమకొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ రిటర్నింగ్ అధికారి గోపు సమ్మిరెడ్డి తెలిపారు. సోమవారం నుంచి 27 వరకు నామినేషన్ పత్రాల అందజేత, 28 నుంచి 30 వరకు నామినేషన్ పత్రాల స్వీకరణ, డిసెంబర్ 2న స్క్రూటినీ, 3న నామినేషన్ల ఉపసంహరణ, 4న అభ్యర్థుల తుది జాబితా విడుదల, 8న ఎన్నికల నిర్వహణ, అదే రోజు సాయంత్రం 3 నుంచి 4 గంటల మధ్య ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలు విడుదల చేస్తామన్నారు.

మాట్లాడుతున్న ఈసంపెల్లి బాబు

'సమస్యల పరిష్కారంలో విఫలం'

నెక్కొండ, నవంబర్ 24: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు విమర్శించారు. మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. కేంద్రం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ల పెంపు, రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. సమావేశంలో ఏరియా కమిటీ కార్యదర్శి నమిండ్ల స్వామి, పరికి మధుకర్, భూపాల్‌రెడ్డి, ఏనుగంతుల నరేశ్, రవి, యాకోబ్, రమేశ్, జనార్దన్, మొగలోజు శారద పాల్గొన్నారు.

శిలాఫలకాలను ధ్వంసం చేయడం సరికాదు

వర్ధన్నపేట, నవంబర్ 24: బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల కోసం వేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పనికిమాలిన చర్య అని బీఆర్ఎస్ నాయకులు మంద సతీశ్, కట్రాల గ్రామ నాయకులు అన్నారు. కట్రాలలోని దూడెల మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలో పలు అభివృద్ధి పనుల కోసం గత ప్రభుత్వం ఏరాటు చేసిన శిలఫలకాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఆదివారం పరిశీలించారు. శిలాఫకాలను ధ్వంసం చేసి పైశాచికానందం పొందడం హేయమన్నారు.

ధ్వంసమైన శిలాఫలాకాన్ని చూపిస్తున్న నాయకులు

పిల్లల సంక్షేమంపై దృష్టి సారించాలి

- విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి
- హాస్టళ్లలో శుభ్రత పాటించాలి
- కలెక్టర్ సత్య శారద
- సంగెం కేజీబీవీ, ఎస్టీ హాస్టల్ తనిఖీ
- వంట గదులు, పరిసరాల పరిశీలన

సంగెం, నవంబర్ 24: ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లల సంక్షేమంపై ఉపాధ్యాయులు, నిర్వాహకులు, అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. సంగెంలోని కేజీబీవీ, ఎస్టీ హాస్టల్‌ను ఆదివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంప్లెంట్ బాక్స్‌ను ఓపెన్ చేసి చూడగా.. సేవ్ వాటర్, సేవ్ ఫుడ్ అని రాసి ఉంది. అనంతరం తరగతి గదులు, కిచెన్, వంట సామగ్రి, బియ్యాన్ని పరిశీలించారు. తర్వాత విద్యార్థినులతో ముచ్చటించారు. మీకు నచ్చిన, మంచిగా బోధించే, మోటివేషన్ ఇచ్చే టీచర్లు ఉంటే కాంప్లెంట్ బాక్స్‌లో రాసి వేయాలని, ఆ బాక్స్ కేవలం సమస్యల కోసమే కాదని, అన్ని విషయాలను అందులో వేయొచ్చని సూచించారు. అనంతరం పిల్లలను చూసేందుకు వచ్చిన తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు. తాగునీటి సమస్య ఉందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎస్‌వో నీలిమ ఎమ్మెల్యే ఫండ్ నుంచి ఆర్‌వో ప్లాంట్‌ను మంజూరు చేశారు. పది రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని, ప్రస్తుతం క్యాన్‌వాటర్ తెప్పిస్తున్నామని కలెక్టర్‌కు వివరించారు. అనంతరం మండలకేంద్రంలోని ఎస్టీ హాస్టల్‌కు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని గదులను కలియతిరిగి పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని వార్డెన్‌ను ఆదేశించారు.

సంగెం: కేజీబీవీలో విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న కలెక్టర్

వంటలను రుచిచూస్తున్న సత్య శారద

తాలు, చెత్తాచెదారం లేని వడ్లు తేవాలి

గీసుగొండ: రైతులు తాలు, చెత్తాచెదారం లేకుండా కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. మండలకేంద్రంలో హార్వెస్టర్ ద్వారా చేపట్టిన వరి కోతలను ఆమె పరిశీలించారు. నాణ్యమైన వడ్లను రూ. 2830 ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ప్యాడీ క్లీనర్‌తో ధాన్యాన్ని శుభ్రం చేయాలని, తేమ శాతం 8 నుంచి 12లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం గీసుగొండ సొసైటీలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే, రైతులు సీసీఐ కేంద్రాల్లో మాత్రమే పత్తిని విక్రయించాలని సూచించారు. రైతులు కూరగాయాల పంట సాగువైపు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో డీఏవో అనురాధ, ఏవో హరిప్రసాద్‌బాబు, ఏఈవో కావ్య, సీఈవో ప్రదీప్ పాల్గొన్నారు.

సర్వతోముఖాభివృద్ధికి ఆహారం ప్రధానం

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మనం అందించి ఆహారమే ముఖ్య భూమిక పోషిస్తుందని కలెక్టర్ సత్య శారద అన్నారు. పీఎం పోషణ్ అభియాన్‌లో భాగంగా డీఈవో ఆధ్వర్యంలో వంచనగిరిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లాస్థాయి మధ్యాహ్న భోజన వంటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని 13 మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే మహిళలు పాల్గొన్నారు. మొదటి బహుమతిని ఖానాపురం మండలం అశోక్‌నగర్ జడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజన కార్మికురాలు సునారీ సుశీల, ద్వితీయ బహుమతిని గీసుగొండ మండలకేంద్రానికి చెందిన రేణుక, తృతీయ బహుమతిని నల్లబెల్లి మండలానికి చెందిన స్వప్న గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వంట గది, స్టోర్ రూంను పరిశీలించారు. పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. హాస్టళ్లలో శుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో డీఈవో జ్ఞానేశ్వర్, హెచ్ఎం నర్సింహాచార్యులు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి, ఎస్‌వో హిమబిందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటున్న ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలి'

వర్ధన్నపేట, నవంబర్ 24: ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు యత్నిస్తున్న ఎమ్మెల్యేలను వెంటనే సస్పెండ్ చేయాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జన్ను నర్సయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును ఎమ్మెల్యేలు గౌరవించాల్సి ఉందన్నారు. కానీ, కొంతమంది మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు వర్గీకరణను నిలిపివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నేతలు ఏబీసీడీ వర్గీకరణ విషయంలో మాల, మాదిగల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. ఆయన వెంట సంఘం నాయకులు జన్ను రాములు, మరుపట్ల అంజయ్య, మారపెల్లి ఎల్లయ్య, చంద్రమౌళి, మామిండ్ల చంద్రయ్య, అనిల్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మిద్దెపాక రవీందర్

జాతీయస్థాయి పోటీలకు సైనిక్‌స్కూల్ విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, డైరెక్టర్

ఖానాపురం, నవంబర్ 24: అశోక్‌నగర్ సైనిక్‌స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి తైక్వాండో, ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సురేందర్ తెలిపారు. ఇటీవల సంగారెడ్డిలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో సైనిక్‌స్కూల్‌కు చెందిన పి.సంజయ్ అండర్-19 విభాగంలో బంగారు పతకం సాధించి డిసెంబర్ 17 నుంచి మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. వికారాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో విద్యార్థి పి.విఘ్నేశ్‌వరుణ్ అండర్-17 విభాగంలో ప్రథమస్థానంలో నిలిచి డిసెంబర్ 5 నుంచి ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. వీరిని ప్రిన్సిపాల్ సురేందర్, డైరెక్టర్ శ్రీనివాసస్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఓరుగల్లు కోటలో వనభోజనాల సందడి

ఖిలావరంగల్, నవంబర్ 24: కోటలో ఆదివారం కార్తీకమాసం బోనాల సందడి నెలకొంది. వాకింగ్ గ్రౌండ్‌లో వరంగల్ పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీలు వనభోజనాలకు తరలివచ్చారు. ఏకశిలా చిల్డ్రన్స్ పార్కులో గౌడ కులస్తులు వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలకు మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి హాజరై పూజలు చేసి మాట్లాడారు. పద్మశాలీలు ఐక్యమత్యంగా కార్తీకమాస వనమహోత్సవం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. పద్మశాలీ సంఘం పట్టణం అధ్యక్షుడు ఆడెపు రవీందర్, వడ్నాల నరేందర్, కుసుమ సతీశ్, డీఎస్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వీ శ్రీరాములు, పద్మశాలీ కుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్, గోరంట్ల రాజు, బేతి అశోక్, బైరి శ్యామ్‌సుందర్, చిప్ప వెంకటేశ్వర్లు, నందాల చందర్ బాబు, బైరి మురళీకృష్ణ, బచ్చు ఆనందం, ఎల్లయ్య పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న హరిబాబు

ఖానాపురం/నెక్కొండ, నవంబర్ 24: మండలంలోని మనుబోతులగడ్డలో సమష్టి రైతుమిత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూక్యా నర్సింహ, ముస్తఫా, కమాలుద్దీన్, హరినాయక్, రైతులు పాల్గొన్నారు. అలాగే, నెక్కొండ మండలంలోని అలంకానిపేట, తోపనపల్లిలో రెడ్లవాడ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ జలగం సంపత్‌రావు, టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

'కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి'

గీసుగొండ, నవంబర్ 24: కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మలోత్ సాగర్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పత్తి, వరితోపాటు అన్ని రకాల పంటలకు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని కోరారు.

వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

చెన్నారావుపేట, నవంబర్ 24: స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సహాయ కార్యదర్శి మల్యాల రవి అన్నారు. మండలకేంద్రంలోని వివేకానంద విగ్రహాన్ని ఆదివారం విశ్వహిందూ పరిషత్ బాధ్యులు పరిశీలించారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి విగ్రహ పరిసరాలను శుభ్రం చేసి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బస్టాండ్‌ను ఆనుకొని ఉన్న విగ్రహాన్ని తొలగించే యత్నాలు చేస్తున్నారని, దీన్ని ప్రతిఘటిస్తామన్నారు. హెల్పింగ్ ఫౌండేషన్ అధ్యక్షుడు వేములపల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవ్వ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

మానుకోట సభను జయప్రదం చేయాలి : నన్నపునేని

గిర్మాజీపేట, నవంబర్ 24: రాష్ట్రంలో రైతులు, గిరిజనులు, దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా సోమవారం ఉదయం 10 గంటలకు మహబూబాబాద్‌లో తలపెట్టిన గిరిజన రైతు ధర్నాలో తూర్పు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్పొరేటర్లు, పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా నేతలతోపాటు నాయకులు, కార్యకర్తలు శివనగర్‌లోని తమ ఇంటి వద్దకు ఉదయం 7 గంటలకు చేరుకోవాలని ఆయన కోరారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్ష

నర్సంపేట, నవంబర్ 24: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్ష నిర్వహించారు. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఎస్‌జీటీలు, పీఈటీలు ఇన్విజిలేషన్ విధులు నిర్వర్తించారు. పరీక్షను ఉన్నతాధికారులు పర్యవేక్షించారు.

సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు

సీతారామాలయంలో సత్యనారాయణస్వామి వ్రతం

ఖిలావరంగల్, నవంబర్ 24: శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించారు. కాగా, ఓ దొంగ తన చేతివాటం ప్రదర్శించాడు. వ్రతం పూర్తయిన తర్వాత దంపతుల మొబైల్‌ను అపహరించాడు. సీసీటీవీ పుటేజీని ఆలయ ట్రస్టు నిర్వాహకులు సోషల్ మీడియాలో వైరల్ చేశారు.

ఘనంగా బొడ్రాయి వేడుకలు

ఖిలావరంగల్, నవంబర్ 24: పడమర కోటలో భూలక్ష్మి, మహాలక్ష్మి సమేత బొడ్రాయి పంచమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలిరోజు ఉదయం గోపూజ గణపతి పూజ, రావిచెట్టు ప్రదక్షిణ, పుణ్యాహవాచనం, కంకణధారణ, అఖండ దీపారాధన, నవగ్రహ, వాస్తు, యోగిని క్షేత్రపాల పూజలు, ఆరాధనలు, హోమాలు నిర్వహించారు. బొడ్రాయి కమిటీ అధ్యక్షుడు ఇనుమల మల్లేశం పాల్గొన్నారు.

బొడ్రాయి వద్ద హోమం చేస్తున్న పూజారులు

హాజరైన జిల్లా న్యాయమూర్తులు

కోర్టులో ఈ సేవా కేంద్రం ప్రారంభం

నర్సంపేట, నవంబర్ 24: నర్సంపేట కోర్టులో ఈ సేవా కేంద్రాన్ని సుప్రీంకోర్టు జస్టిస్ పి.నర్సింహారావు, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆధారే ఆదివారం వీడియో లింకేజీ ద్వారా పర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీబీ నిర్మలా గీతాంబ, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్, న్యాయమూర్తి డి.చండీశ్వరీదేవి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుట్టపాక రవి, కార్యదర్శి సిలువేరు కిరణ్‌కుమార్, ఏజీపీలు కె.సంజయ్‌కుమార్, బి.శివ, న్యాయవాదులు కొమ్ము రమేశ్‌యాదవ్, మోటూరి రవి, నారగోని రమేశ్, ఠాకూర్ సునీత, బొట్ల పవన్, నాగుల రమేశ్, అశోక్, వీరేశ్, స్రవంతి, దాస్యం రంగనాథస్వామి పాల్గొన్నారు. అనంతరం పక్కనే ఉన్న మహిళా కారాగారాన్ని జిల్లా న్యాయమూర్తులు సందర్శించారు. మహిళా ఖైదీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాలు, సూచనల కోసం న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించాలని సూచించారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యమకారులు

'సంక్షేమ పథకాలు అమలు చేయాలి'

సంగెం/గీసుగొండ, నవంబర్ 24: తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయాలని జిల్లా అధ్యక్షుడు నందగిరి రజినీకాంత్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం టీయూఎఫ్ పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ నెల 27, 28న కరీంనగర్ నుంచి వేములవాడకు పాదయాత్ర చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి, కేయూ విద్యార్థి ఉద్యమ నాయకులు యార బాలకృష్ణ, జున్న రాజు, రాజమల్లు, ఖాజామైనోద్దిన్, లింగన్న, శ్రీనివాస్, సురేందర్, రాజు, శ్రీను, ప్రసాద్ పాల్గొన్నారు. అలాగే, గీసుగొండలో జిల్లా అధ్యక్షుడు రజినీకాంత్ పాదయాత్ర పోస్టర్లు